# ఇది వార్త కాదు

– తుల్లి రాజగోపాల్

**ఆఫీసులోకి అడుగుపెట్టేసరికి "ఎడిటర్‌గారు మీ కోసమే ఎదురు చూస్తున్నారు" అని చెప్పింది టైపిస్ట్ కమ్ అకౌంటెంట్ సుగుణ.**

ఉదయాన్నే నా కోసం ఎదురుచూస్తున్నారంటే ఏదో స్పెషల్ స్టోరీ గురించే అయ్యుంటుందనుకుంటూ గోవిందరావుగారి రూమ్‌లోకి అడుగుపెట్టాను. నన్ను చూడగానే ఆయన "రా, రా. నీ కోసమే ఎదురుచూస్తున్నాను" అని ఆయన ఎదురుగా వున్న కుర్చీ చూపించారు కూర్చోమన్నట్లుగా.

సంగతేంటన్నట్లుగా ఆయన వంక చూశాను. ఆయనొకసారి చిన్నగా దగ్గి "మునిసిపల్ ఆఫీసులో ఉద్యోగులు ప్రతి చిన్న పనికి లంచం అడుగుతున్నారు. చేయి తడిపితేగాని ఫైలు కదలడం లేదట. చాలామంది కంప్లయింట్ చేస్తున్నారు. నిన్న మా బావమరిది పనిమీద వెళ్తే వంద రూపాయలు గుంజిగాని పని పూర్తిచేయలేదట. ఇక చూస్తూ వూరుకుంటే లాభం లేదు. మన పేపర్లో దాని గురించి వార్త రాయాలి. ఆ ఉద్యోగుల లంచాల భాగోతం అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలి. వార్త పకడ్బందీగా వాళ్ళకి బుద్ధొచ్చేలా వుండాలి" అని చెప్పారాయన.

ఒక ప్రాంతీయ దినపత్రిక ఎడిటర్‌గా ఆయన అటువంటి వార్త ఆశించడం న్యాయమే. ఆ పేపర్లో విలేఖరిగా పనిచేసే నేను ఆ వార్తను వెంటనే వ్రాయాలి మరి తప్పదు. ఎడిటర్‌గారు ప్రత్యేకించి చెప్పాక కూడా నేనా వార్త రాయకపోతే నా ఉద్యోగం పుటుక్కుమని ఊడుతుంది. అక్షరాలు రాయడం తప్ప మరో పని నాకు చేతకాదు.

కాని ఆ వార్త రాయాలనిపించడం లేదు. నా ముఖంలో ప్రస్ఫుటమవుతున్న భావాలు గమనించినట్లుగా "ఏంటి ఆలోచిస్తున్నావ్? ఆ వార్త రాయడం వల్ల ప్రజలకు మనమెంతో మేలుచేసిన వాళ్ళమవుతాం!" అన్నారు మా ఎడిటర్‌గారు.

ఆ మాటలంటున్న ఆయన ముఖాన్ని పరిశీలనగా చూశాను. ఆహా! ఎంత నిజాయితీగా చెప్తున్నాడీయన. ప్రజలకు మేలుచేయాలి. అవును మరి పత్రికలు వున్నదెందుకు! ఇటువంటి తప్పుడు పనులను ఎండగట్టడానికే! అవినీతిని, కుంభకోణాలను బైటకు తీసి ప్రజలకు తెలియజేయాలి. పత్రికలంటే వ్యవస్థకు నాలుగోస్తంభం వంటివి. విలేకర్లంటే 'వాచ్ డాగ్స్ ఆఫ్ ది సొసైటీ'.

అన్నీ నిజమే! కాని మా ఎడిటర్ మాటలే నిజం కావు. గతంలో ప్రభుత్వ ఆస్పత్రిలో జరుగుతున్న అవినీతిని, సూపరింటెండెంట్ లంచగొండితనాన్ని ఆధారాలతో సహా సేకరించి వార్త రాస్తే ఈ ఎడిటర్ మహాశయుడు ఏం చేశాడు! ఆ వార్తని పేపర్లో రానివ్వకుండా నొక్కిపెట్టాడు. ఆదేమంటే – ఆ సూపర్నెంట్ ఆయనకి కావలసినవాడు, ఆ వార్త రాస్తే పరోక్షంగా ఈయన పరువు పోతుంది!

ఈ వూరి ఎమ్మెల్యే అవినీతి గురించి, అక్రమార్జన గురించి రాసినా అంతే! ఆ ఎమ్మెల్యే ప్రభుత్వ క్వారీని రహస్యంగా తవ్వించి అమ్ముకుంటుంటే, తాను అంతకంటే రహస్యంగా ఫోటోలు తీసి, ప్రభుత్వం, ప్రజలు అదిరిపోయేలా వార్త సిద్ధం చేస్తే ఏం చేశాడీయన! "మా కులం ఎమ్మెల్యే గురించి చెడుగా రాస్తావా!" అని నా మీద ఇంతెత్తు ఎగిరిపడి ఆ వార్తను చెత్తబుట్టకు ఆహారంగా వేశాడు. "నీ స్పీడు తగ్గించుకో కుమార్" అని సలహా ఇచ్చాడు. "పెద్దవాళ్ళతో మనకు గొడవెందుకు" అని నన్ను బుజ్జగించాడు.

కాని ఆ పెద్దవాడు మూడేళ్ళ క్రితం చాలా చిన్నవాడని, ఎన్నికల్లో రిగ్గింగ్ చేసి గెలిచాడని, ఆ తర్వాత దొరికినకాడికి దోచుకుంటున్నాడని తెలిసినా మాట్లాడడు.

ప్రభుత్వ అధికారుల గురించి వ్రాస్తే అడ్వర్టయిజ్‌మెంట్లు రావంటాడు. పోలీసాఫీసర్ల గురించి వ్రాస్తే కాంటాక్ట్స్ దెబ్బతింటాయంటాడు. పేపర్ నడిపే యజమానే ఎడిటర్‌గా వుంటే లోకల్ పేపర్లలో ముక్కుసూటిగా వార్తలు వ్రాయాలనుకునే విలేఖరికి అనుక్షణం భంగపాటే! అందుకు ఉదాహరణ నేనే!

ఇప్పుడీ మునిసిపాలిటీ ఉద్యోగుల లంచగొండితనం గురించి వ్రాయమంటున్న మా ఎడిటర్ నిజాయితీకి జోహార్లర్పించాలి. ఆ ఉద్యోగుల అవినీతి గురించి నాకు తెలిసి చాలా రోజులయింది. పత్రికా విలేఖరిగా అటువంటి వార్తల పట్ల ఉదాసీనంగా వుండకూడదని తెలుసు. అయినా నిర్లి



ముగ్గురు మతిమరుపు సైంటిస్టులు రైలు కదిలేదాకా మాట్లాడుకుంటూ నుంచున్నారు. రైలు స్టేషన్‌నుంచి కదలగానే ఇద్దరు సైంటిస్టులు కంగారుగా రైలెక్కేశారు. అక్కడ ఆగిపోయి కంగారుపడుతున్న సైంటిస్టును చూసి ఒక రైల్వేఅధికారి 'మీరేం కంగారుపడకండి. అరగంటలో ఇంకో రైలుంది. ఎక్కొచ్చు.' అన్నాడు. 'అసలు రైలెక్కాల్సింది నేనయ్యా! వాళ్ళిద్దరూ నాకు సెండాఫ్ ఇవ్వడానికి వచ్చారు...' అని వాపోయాడా సైంటిస్టు.

రామరాజు వంశీధర్, Hyderabad, AP

**MATRIMONIALS..JULY 1993**

**F93055303:** From Dr., Engr., or other professional brahmin boys for a very fair, beautiful brahmin girl, 19, 5'3",B.Sc. Statistics, Bharadwajasa Gotra. Pl.w.r.t the follwoing address

**F93065402:** From Telugu Brahmin professional boys either citizens or about to get green cards for pretty fair 5'1" Dentist girl presently in India. Parents in Africa. Both brothers and sisters settled in US. Write 655,S.Fair Oaks Ave. #J-113, Sunnyvale, CA 94086.

**M93053203:** Arya Vysya Medical Graduate, 30 yrs. in India invites alliance from Arya Vysya Girl, U.S.Cit/Res/Stu. Pl. contact (201) 515-0349.

**M93053303:** Arya Vysya Medical Resident in US, 30 yrs. invites alliance from Arya Vysya Girl, preferable a Medical Graduate. Pl. contact (201) 515-0349.

**M93053403:** Brahmin Med. Grad. MS, Neurosurgery, 5'8",32, handsome, in Madras Govt. serive, seeks alliance from educated and accomplished brahmin girls in US. Pl.w.r.t. the following add.

******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

******************************

Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.

******************************


Dr. Vijaya Radhakrishna, M.D., F.A.A.P.

announces with pleasure

the association of

Dr. Subramanyam Ganti, M.D., F.A.A.P.

in her Pediatric Practice

on July 6th, 1992

155 Stelton Rd.
Piscataway, NJ 08854
(908) 752-8442

Williamsburg Commons
Aver Court Bldg. 8B
East Brunswick, NJ 08816
(908) 390-7552


ఇదివార్తకాదు - ముగింపు.

ష్టంగా వుండిపోయాను. కాని ఈ రోజున మా ఎడిటరే ఆ వార్త రాయమంటున్నాడే!

"సాయంత్రానికి ఆ వార్త రెడీచేస్తే రేపు బేనర్ ఇద్దాం. వీలుంటే రెండు రోజులపాటు వరుసగా వేద్దాం: పూర్తి వివరాలు సేకరించు. నువ్వు తలుచుకుంటే అదిరిపోయేలా రాయగలవ్!" అంటూ నన్ను పొగడసాగారాయన. ఎదుటివాడిచేత తనకు కావలసిన పనిని చక్కగా చేయించుకోగల నేర్పరి!

నేనేం మాట్లాడకపోవడం చూసి "ఏం కుమార్, ఏమంటావ్?" అనడిగారు. నేను అప్పటికే ఒక నిర్ణయానికొచ్చాను. అందుకే "సారీ సర్! నేనా వార్త రాయలేను" అన్నాను స్థిరంగా. ఆయన ఆశ్చర్యపోతూ నావంక చూశారు. నా నుండి అటువంటి సమాధానం వస్తుందని ఊహించుండకపోవచ్చు. "అంటే ఆ ఉద్యోగులు లంచాలు పుచ్చుకోవడం లేదంటావా?" అన్నారాయన కోపంగా.

నేను చిన్నగా నవ్వుతూ "లేదనను. వాళ్ళు నిజంగానే లంచాలు పుచ్చుకొంటున్నారు. కాని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, ఎమ్మెల్యే, ఇతరత్రా మీకు కావలసిన దగుల్బాజీలు ప్రజలను దోచుకుంటున్నంత కాదు..." అనే సరికి ఆయన ముఖం కోపంతో జేవురించింది.

నాకు తెలుసు – ఆ పత్రికలో నా ఉద్యోగానికి అదే చివరి ఘడియని! అయినా నేను చెప్ప దలుచుకుంది ఇన్నాళ్ళకు ధైర్యంగా చెప్పే అవకాశమొచ్చింది. ఇక తరువాత జరుగబోయే పరిణామాలు గురించి ఆలోచించ దలుచుకోలేదు. అందుకే మళ్ళీ నా మాటలు కొనసాగిస్తూ "ఆ ఉద్యోగులు ఆఫీసు కొచ్చే వాళ్ళని జలగల్లా పీడిస్తున్నారు. నిజమే! కాని వాళ్ళకా పరిస్థితి ఎందుకొచ్చిందో తెల్సామీకు? వారికి మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. అందుకే అది అవినీతి వార్త కాదు, ఆకలి వార్త. అదసలు నా దృష్టిలో వార్తే కాదు" అని బైటకు నడిచాను.

